సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 10, మే 2024 పేజీలు - 8

నల్గొండలో...

# సైదిరెడ్డికి కలిసిరాని కమలనాథులు

- ప్రచారంలో కనిపించని సీనియర్ నేతలు
- బిఆర్ఎస్ నుండి బిజేపిలోకి వలస వచ్చిన అభ్యర్థి
- మోడీ పథకాలే గెలిపిస్తాయనే ధీమా...
- ఒక్క ఎమ్మెల్యే కూడా గెలవని బీజేపి గెలుపు ఏలా సాధ్యం...?



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిజేపి తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఇటీవలే బిఆర్ఎస్ నుండి బిజేపిలో చేరడంతో ఆ పార్టీ సీనియర్ నేతలు ప్రచారానికి దూరంగా ఉంటున్నట్లు తెలుస్తుంది. నల్గొండ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఒక్క సీటు కూడా రాని బీజేపి అభ్యర్థి నల్గొండ ఎంపీగా గెలుస్తారనే ధీమాతో ముందుకు సాగుతున్నారు. కాని బీజేపి సీనియర్ నేతలు, ఆర్ఎస్ఎస్ నాయకులు గెలుపుకోసం పెద్దగా ప్రచారం చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఏండ్ల తరబడి పార్టీ కోసం అహర్నిషలు పనిచేసిన సీనియర్‌లను కాదని బిఆర్ఎస్ నుండి బీజేపిలోకి వలసలు వచ్చిన సైదిరెడ్డికి టికెట్ ఇవ్వడం పై పలువురు నేతలు ప్రచారంలో కనిపించడంలేదు. అభ్యర్థి సైదిరెడ్డికి హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మాత్రమే కొంత పట్టు ఉన్నట్లు తెలుస్తుంది. మిగిలిన కోదాడ, సూర్యాపేట, మిర్యాలగూడ, దేవరకొండ, నల్గొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లో అతనికి పరిచయాలు లేవు. అదేవిధంగా బీజేపికి గ్రామస్థాయిలో కార్యకర్తలు పెద్దగా లేరని చెప్పవచ్చు. నల్గొండ నియోజకవర్గంలో కేవలం పట్టణంలో మాత్రం బీజేపికి కొంత ఓటింగ్ శాతం ఉన్నట్లు తెలుస్తుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆయన తన ప్రచారాన్ని ముమ్మరం చేసినప్పటికీ స్థానిక ముఖ్య నేతలు కలిసి రావడం లేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సీనియర్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు రఘువీర్ రెడ్డికి కాంగ్రెస్ శాసనసభ్యులు పూర్తి మద్దతు తెలుపుతున్నారు. ఆయన గెలుపు నల్లేరుమీద నడకేనని పలువురు రాజకీయ నేతలు పేర్కొంటున్నారు. బీజేపి అభ్యర్థి మాత్రం కేంద్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని మోడీ చేసిన అభివృద్దే తన గెలుపుకు దోహదపడుతుందనే ధీమాతో ముందుకు సాగుతున్నారు. మరోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందనే ప్రజలు నల్గొండ నియోజకవర్గంలో ప్రజలు తన గెలుపుకు సహకరిస్తారనే నమ్మకంతో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఏ నియోజకవర్గానికి వెళ్లినా ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు సైదిరెడ్డితో పెద్దగా కలిసిరావడం లేదు. మోడి అభివృద్ధి సంక్షేమ పథకాలపైనే ఆశలు పెట్టుకున్న బిజెపి అభ్యర్థిని ప్రజలు ఏ మేరకు ఆదరిస్తారో చూడాల్సిందే... 7 నియోజకవర్గాల్లో బీజేపికి ఓటింగ్ శాతం తక్కువనే కనిపిస్తుంది. ఒక్క శాసనసభ్యుడు కూడా బీజెపికి లేకపోవడంతో ఆ నియోజకవర్గ

మిగతా 2లో

## 11నుండి 13వ తేది వరకు

# బార్లు, వైన్ షాపులు, కల్లు దుకాణాలు బంద్

## - కలెక్టర్ హనుమంతు కే.జండగే



భువనగిరి కలెక్టరేట్, మేజర్‌న్యూస్ : ఈనెల 13వ తేదిన జరుగు పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో జరిగే విధంగా ,అందులో భాగంగా ఈనెల 11వ తేది సాయంకాలం నుండి 13వ తేది సాయకాలం వరకు మరియు జూన్ 4వ తేదిన ఓట్లు లెకింపు పూర్తి అయ్యే వరకు జిల్లాలోని అన్ని బార్లు,వైన్‌షాపులు,కల్లు దుకాణాలు,కల్లు డిపోలు బంద్ చేయబడుతాయని జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ హనుమందు కే జండగే తెల్పారు.అందుకు అనుగుణంగా ఎక్సైజ్ శాఖ అన్ని బార్లు,వైన్‌షాపులు,కల్లు దుకాణాలు,కల్లు డిపోలు బంద్ చేయడం జరుగుతుందని,దీనిని ఎవరైన ఉల్లంగించినట్లైతే 1951 ప్రజా ప్రతినిధ్యం చట్టం 135 సి సెక్షన్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతందని తెల్పారు.

# గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

## - ఎమ్మెల్యే మందుల సామెల్

మోత్కూర్, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం సేవా దృక్పదంతో సేవ చేయాలని తుంగతూర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మండల కేంద్రంలో ఆరెగూడెం రోడ్డులో ఆగస్త్య ఆసుపత్రిని ప్రారంబించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిదిగా పాల్గోని ఆసుపత్రిని ప్రారంబోత్సవం నిర్వహించి మాటలాడుతు ప్రజలకు యాజమాన్యం సేవా దృక్పదంతో వైద్య సేవలను అందించాలని సూచించారు. ఈ మున్సిపాలిటిలోకి మరిన్ని ఆసుపత్రులు ప్రారంబించి, మండల పరిదిలోని ప్రజలకు సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమములో మున్సిపాల్ చైర్మన్ గుర్రం కవిత, రెడ్‌క్రాస్ సోసైటి జిల్లా చైర్మన్ డా॥జి.లక్ష్మి నరసింహరెడ్డి, మున్సిపాల్ వైస్ చైర్మన్ బి.వెంకటయ్య,కౌన్సిలర్ వెంకన్న, కాంగ్రేస్ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, మాజీ ఈధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డ, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు జి.రామచంద్రగౌడ్, నాయకులు దామోదర్‌రెడ్డి, బొల్లు యాదగిరి, గౌరు శ్రీనివాసు,సీనియర్ జర్నలిస్టు ఎస్.ఎన్ చారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పి.రమేష్, శ్రీనివాస్‌రెడ్డి,నాగార్జున రెడ్డి, వేణు, ఆసుపత్రి నిర్వాహకుడు ఈదులకంటి మహేందర్‌రెడ్డి, పడమటి రాంరనెడ్డి, డా॥ం కరుణాకర్‌రెడ్డి, మానసిక వైద్యులు డా॥శివరామకృష్ణ, సత్తిరెడ్డి, పసునూరు చంద్రారెడ్డి పాల్గోన్నారు.



# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్రయుక్తంగా సాగాయి. హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 18,56,670.

# విద్యార్థిని శాదం అనన్య రెడ్డిని కలెక్టరేట్‌లో సన్మానించిన కలెక్టర్ వెంకట్రావు

నూతనకల్, మేజర్‌న్యూస్ : ఇటీవల విడుదలైన పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫలితాలలో 10 జీపీఏ పాయింట్లు సాధించిన మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థిని శాదం అనన్య రెడ్డిని గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.వెంకట్రావు చేతుల మీదుగా మెమెుంటోను, ప్రశంస పత్రమును అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతిలో కనబరిచిన ప్రతిభను అలాగే కొనసాగిస్తూ ముందు ముందు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ జీవితంలో ఉజ్వల భవిష్యత్తుపై ముందడుగు వేయాలని వారు దీవించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్,మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారగాని వెంకట్ గౌడ్, ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, విద్యార్థిని తల్లిదండ్రులు, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## నల్గొండలో... బిఆర్ఎస్ అభ్యర్థి

# కంచర్లకు ఎదురు గాలి...?

- ప్రచారానికి కలిసిరాని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు
- ఇతర పార్టీలకు జంప్ అవుతున్న కిందిస్థాయి క్యాడర్
- 7 నియోజకవర్గాల్లో కేవలం ఒక్కస్థానమే బిఆర్ఎస్
- గెలుపు ఏలా సాధ్యం..!



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ప్రచారంలో స్థానిక నేతలు కలిసి రావడం లేదని విమర్శలు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆయన తన ప్రచారాన్ని ముమ్మరం చేసినప్పటికీ స్థానిక ముఖ్య నేతలు కలిసి రావడం లేదు. గత లోక్‌సభ ఎన్నికల్లో నల్గొండ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే. ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ముందు జరిగిన లోక్‌సభ ఎన్నిక ల్లో ఇప్పటి బిఆర్ఎస్ నేత శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి 2009, 2014 రెండు పర్యాయాలు కాంగ్రెస్ ఎంపీగా కొనసాగిన విషయం తెలిసిందే. ప్రస్తుతం శాసనమండలి చైర్మన్‌గా కొన సాగుతున్న గుత్తా తనయుడు అమిత్ రెడ్డికి టికెట్ వస్తుందని అందరు ఆశిం చినా ఆయనకు దక్కకుండా కొంతమంది బిఆర్ఎస్ నేతలే అడ్డుపడడంతో బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేయని కంచర్ల కృష్ణారెడ్డికి ఎంపీ అభ్యర్థిగా రంగంలోకి దింపడంతో గుత్తా వర్గీయులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ఇతర పార్టీలకు జంప్ కావడంతో కంచర్ల వెంట ప్రచారానికి ఆ పార్టీ నాయకులు దూరమయ్యారు. గుత్తా సుఖేందర్ రెడ్డికి మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, నల్గొండ, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో ఆయన వర్గీయులు ఎవరూ కూడా పెద్దగా ప్రచారంలో పాల్గొనడం లేదని తెలుస్తుంది. పలు నియోజకవర్గాల్లో గుత్తా క్యాడర్ అంతా ఇప్పటికే అధికార పార్టీలో చేరిపోయారు. పలు మండలాల్లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి నేతల వరకు బిఆర్ఎస్ పార్టీలో పెద్దగా కనిపించడం లేదు. బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి సోదరుడు మాజీ ఎమ్మెల్యే కం చర్ల భూపాల్ రెడ్డి తిరుగుతు న్నప్పటికీ న ల్గొండ నియో జక వర్గంలోని కనగల్, తిప్పర్తి, నల్గొండ మండలాల్లో పలువురు జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పిఏసిఎస్ చైర్మన్‌లు సైతం పార్టీలు మారడంతో నల్గొండ నియోజకవర్గంలో కూడా బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ సగానికి సగం దూరమైంది. దీంతో నల్గొండ బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకు ఎదురు గాలి వీస్తుంది. ఇదే రీతిలో బిజేపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డికి కూడా ఒక్క శాసనసభ్యుడు కూడా లేకపోవడం బీజేపి సీనియర్ నాయ కులు ఆయనతో పెద్దగా కలిసి రావడం లేదు. ఆయన పరిస్థితి కూడా ఇదే తరహాలో ఉంది. ఒక్క సూర్యాపేట నియోజకవర్గం తప్ప నల్గొండ పార్లమెంట్ పరిధిలోని మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, నల్గొండ, హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్య ర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఈ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్‌కు పెద్దగా జనబలం లేదు. అలాంటప్పుడు బిఆర్ఎస్ ఎంపీగా కంచర్ల కృష్ణారెడ్డి గెలవడం కష్టమేనని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. నల్గొండ పార్లమెంట్ పరిధిలో గుత్తా సుఖేందర్ రెడ్డి అనుచరులంతా బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉన్నట్లు తెలుస్తుంది. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి ఒక్కరే కృష్ణారెడ్డికి అన్నీ తానై ప్రచారంలో పాల్గొంటున్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఒక్కరే పార్లమెంట్ సభ్యున్ని గెలిపించడం ఏలా సాధ్యమవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. నల్గొండ ఖిల్లా పై 2009 నుండి 2024 వరకు కాంగ్రెస్ పార్టీ జెండానే ఎగురుతుంది.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పాల్గొన్న కంకణాల



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన ఇడమోని తిరుపతమ్మ వెంకటయ్య కూతురు దీక్షిత నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్‌ను తొలగించాలని రేషన్ షాప్‌కు తాళం

నూతనకల్, మేజర్‌న్యూస్ : లబ్ధిదారులతో అసభ్యకారణంగా మాట్లాడుతున్న మండల పరిధిలోని యడవెల్లి గ్రామ రేషన్ డీలర్ ను తొలగించాలని గ్రామస్తులు గత రెండు రోజుల నుండి రేషన్ దుకాణం కి తాళం వేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయడం లేదన్నారు. ఉండవలసిన స్టాక్ మించి అధికంగా ఉన్నందున అధికారులు ఆయనను గతంలో సస్పెండ్ చేసినా తీరు మారడం లేదన్నారు. వయసు పైబడినందున ఆయనను తొలగించి మరొకరికి అవకాశం ఇవ్వాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.



## వైద్య ఖర్చులకు వెదిరే బ్రదర్స్ ఆర్థిక సహాయం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన జాల లింగస్వామి ఇటీవల అక్షర హాస్పిటల్‌లో అపెండెక్స్, హెర్నియా సర్జరీ కావడంతో విషయం తెలుసుకున్న వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే బ్రదర్స్ మెగా రెడ్డి, విజేందర్ రెడ్డిలు జాల లింగస్వామినీ పరామర్శించి వైద్య ఖర్చులకు రూ. 10,000/ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి గ్రామం మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ పెద్దలు అక్కెన అప్పారావు, గ్రామ శాఖ అధ్యక్షులు దాం యాదయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయపర్తి లింగయ్య ,సుక్క శ్రీశైలం, సూర మహేష్, జాల వెంకటేష్, బీమనపల్లి నరసింహ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జీడిమెట్ల శంకర్, చింతల చిన్న, బాజా మనోజ్, జీడిమెట్ల దశరథ పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండలంలోని తూర్పు తండాలోని పత్లవత్ నితిన్ నివాసంలో అక్రమ మద్యం ఉన్నట్లు తెలుసుకున్న ఎస్సై రంగారెడ్డి గురువారం రైడ్ చేశారు. 36 కేఫ్ బీర్ బాటిల్స్ పట్టుకున్నారు. మద్యం నిల్వ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో వున్నందున అక్రమంగా మద్యం తరలించిన, నిల్వ ఉంచిన చట్ట ప్రకారం శిక్షకు గురవుతారని ఎస్ఐ వెల్లడించారు.




## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### పోచంపల్లి ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టు కొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోచంపల్లి ఎస్ఐ కె.భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కప్రాయిపల్లి, పిల్లాయిపల్లి గ్రామాలలో పోలీస్ శాక ఆద్వర్యంలో శాంతి భద్రత కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఓట్‌ను స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలతో సంభాషించారు. హాని కలిగించే సమస్యలు, స్థానిక ఇబ్బందుల గురించి తమ దృష్టికి తీసుకొని రావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శంకర్, హెడ్ కానిస్టేబుల్ శ్రీను పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మ సమాజ్ పార్టీ నామినేషన్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ధర్మ సమాజ్ పార్టీ ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి బరిగేల దుర్గాప్రసాద్ మహారాజ్ నల్లగొండ పట్టణ కేంద్రంలో గురువారం భారీ ర్యాలీతో నామినేషన్ వేశారు. కలెక్టర్ భవన్ వరకు ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేయనున్నారు.. కావున ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రులు విద్యావంతులు ప్రజాస్వామ్య ప్రేమికులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ శ్రీను పిలుపునిచ్చారు.